## హ్యాండ్‌బాల్ మహిళా జట్టు ఎంపిక



పోటీల్లో పాల్గొననున్న జట్టు సభ్యులు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ హ్యాండ్‌బాల్ మహిళా జట్టును గురువారం ఎంపిక చేశారు. వివిధ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థినుల నుంచి ప్రతిభ చూపిన వారిని తుది జట్టులోకి తీసుకున్నారు. ఎంపికైన జట్టు సభ్యులు ఈ నెల 23 నుంచి 26వరకు కేరళలో జరగనున్న ఇంటర్ వర్సిటీ సౌత్‌జోన్ హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొంటారు. కార్యక్రమంలో క్రీడా కార్యదర్శి దిలీప్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మానవాళికి ఉపయోగపడే పరిశోధనలు జరగాలి



మాట్లాడుతున్న వీసీ టీకేకే రెడ్డి. చిత్రంలో విజయ్‌కుమార్‌రెడ్డి, కేవీఆర్ తదితరులు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: మానవాళికి అవసరమైన పరిశోధనలు జరగాల్సిన ఆవశ్యకతను జేఎన్‌టీయూ వీసీ డాక్టర్ టి. కిషన్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం వర్సిటీ ఆడిటోరియంలో గుర్తింపు పొందిన, అటానమస్ ప్రైవేట్ కళాశాలల యాజమాన్య ప్రతినిధులు, ప్రిన్సిపాళ్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి కళాశాల ఈ దిశగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు ఆర్-25 నిబంధనలు, సిలబస్‌లో మార్పులు, విద్యార్థుల ప్రయోజనాలకు పెద్దపీట వేసిన విషయాలను ప్రస్తావిస్తూ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ చేశారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రతి కళాశాలలో ముఖ గుర్తింపు హాజరు అమల్లోకి తీసుకురావాలని ఆదేశించారు. పరీక్ష, కండోనేషన్ ఫీజుల విషయంలో ఫిర్యాదులు వస్తున్నాయని, వర్సిటీ నిర్దేశిత ఫీజు కంటే అదనంగా తీసుకుంటే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సిందేనని సూచించారు. రెక్టార్ డాక్టర్ కె. విజయ్‌కుమార్‌రెడ్డి, అకడమిక్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ డాక్టర్ వి. కామాక్షి ప్రసాద్, పరీక్షల విభాగం డైరెక్టర్ డాక్టర్ జి. కృష్ణమోహన్‌రావు, అకడమిక్ ఆడిట్ డైరెక్టర్ తారాకల్యాణి తదితరులు పాల్గొన్నారు.

నవభూమి

## డిమాండ్ ఆధారిత పరిశోధనలే లక్ష్యం కావాలి: వీసీ కిషన్ కుమార్ రెడ్డి

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, మార్చి 12:** సమకాలీన అవసరాలకు అనుగుణంగా ఉన్నత విద్యాసంస్థల్లో డిమాండ్ ఆధారిత పరిశోధనలు జరగాల్సిన అవసరం ఎంతైనా ఉందని జేఎన్‌టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ టీ. కిషన్ కుమార్ రెడ్డి ఉద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక స్పెషల్ డ్రైవ్ లో భాగంగా గురువారం వర్సిటీ ఆడిటోరియంలో ప్రైవేట్ అనుబంధ, అటానమస్ ఇంజినీరింగ్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, యాజమాన్యాలు, పరీక్షల కంట్రోలర్లతో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వీసీ డాక్టర్ కిషన్ కుమార్ రెడ్డి ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఇంటర్ డిసిప్లినరీ పరిశోధనలు అత్యంత కీలకమని, విద్యార్థులు, అధ్యాపకులు కేవలం పుస్తక విజ్ఞానానికే పరిమితం కాకుండా, సమాజానికి, పరిశ్రమలకు ఉపయోగపడే



డిమాండ్ ఆధారిత పరిశోధనల వైపు అడుగులు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వర్సిటీ భవిష్యత్ వ్యూహాత్మక ప్రణాళికలను, సిరి ప్రాముఖ్యతను సభకు హాజరైన ప్రతినిధులకు వీసీ సోదాహరణంగా వివరించారు.

**అదనపు ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు..**

నూతనంగా ప్రవేశపెట్టనున్న ఆర్ 25 పాఠ్యాంశాలకు సంబంధించిన మార్పులపై రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. 2026, 27 విద్యా సంవత్సరానికి సంబంధించిన అకడమిక్ క్యాలెండర్లు, అనుబంధ గుర్తింపు ప్రక్రియ



వివరాలను అందించారు.

పరీక్షలు, కండోనేషన్ ఫీజుల పేరిట కళాశాలలు విద్యార్థుల నుంచి అదనపు రుసుములు వసూలు చేస్తే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. వర్సిటీ నిర్దేశించిన ఫీజులనే కచ్చితంగా తీసుకోవాలని స్పష్టం చేశారు. విద్యార్థుల మూల్యాంకనం, అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ, వర్సిటీ పోర్టల్‌లో వివరాల నమోదులో తప్పులు చేసే విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కళాశాలల్లో త్వరలో ఫేషియల్ రికగ్నిషన్ (ముఖ గుర్తింపు) ఆధారిత బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అమలు చేయనున్నట్లు రిజిస్ట్రార్ ప్రకటించారు.

www.navabhoomi.com
13 Mar 2026 - Page 6

## హ్యాండ్ బాల్ మహిళా జట్టు ఎంపిక



బాలానగర్: జేఎన్‌టీయూలో సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ హ్యాండ్ బాల్ మహిళా జట్టు ఎంపిక బుధవారం జరిగింది. సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రొఫెసర్ ఎన్.ఎస్. దిలీప్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అశోక్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపికకు చీఫ్ సెలక్టర్‌గా సీఎంఆర్ కాలేజీ ఫిజికల్ డైరెక్టర్ తోట మోహన్‌రావు వ్యవహరించారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 23 నుంచి 26వ తేదీ వరకు కేరళలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ కొట్టాయంలో నిర్వహించే సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ హ్యాండ్ బాల్ ఛాంపియన్‌షిప్‌లో యూనివర్సిటీ తరపున పాల్గొననున్నారు.

## పరిశోధనలకూ ప్రాధాన్యమివ్వండి

హైదరాబాద్‌సిటీ, మార్చి12(ఆంధ్రజ్యోతి): ఉన్నత విద్యాసంస్థల్లో విద్యతో పాటు పరిశోధనలకూ అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాల్సిన అవసరం ఉందని జేఎన్‌టీయూ వీసీ కిషన్‌కుమార్‌రెడ్డి ప్రైవేటు ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు, యాజమాన్య ప్రతినిధులకు సూచించారు. ప్రత్యేకించి ప్రపంచ వ్యాప్తంగా ఇంటర్ డిసిప్లినరీ పరిశోధనలకు ఉన్న ప్రాముఖ్యతను గుర్తించాలని కోరారు. ప్రభుత్వం చేపట్టిన 'ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక' డ్రైవ్‌లో భాగంగా వర్సిటీలో ప్రైవేటు అఫిలియేటెడ్ కళాశాల యాజమాన్య ప్రతినిధులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ డిమాండ్ ఆధారిత పరిశోధనలను నిర్వహించడం అవసరమని స్పష్టం చేశారు. రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అఫిలియేటెడ్ కళాశాలల్లో ఫేషియల్ రికగ్నేషన్ బయోమెట్రిక్ హాజరు వ్యవస్థ అమలులో విద్యార్థుల, ఆచార్యుల హాజరు కోసం తీసుకోవాల్సిన చర్యలపై త్వరలోనే కళాశాలలకు మార్గదర్శకాలను జారీ చేస్తామన్నారు. సమావేశంలో రెక్టార్ విజయకుమార్ రెడ్డి, అకాడమిక్ అండ్ ప్లానింగ్ విభాగం డైరెక్టర్ కామాక్షి ప్రసాద్, పరీక్షల విభాగం కృష్ణమోహనరావు, ఆడిట్‌సెల్ డైరెక్టర్ తారాకల్యాణి, ఆర్అండ్‌డీ డైరెక్టర్ సత్యసావిత్రి తదితరులు పాల్గొన్నారు.